
భాగ్యనగర్, సంతోష్‌నగర్ చౌరస్తాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబీకులు


కోతిరాంపూర్‌లో..


మొగ్దుంపూర్‌లో ..





బతుకమ్మలతో మహిళలు


బద్దిపల్లిలో..


దుర్శేడ్‌లో..


తాహెర్‌కొండాపూర్‌లో..

వాడవాడలా పూల జాతర

ఘనంగా సద్దుల బతుకమ్మ - వేడుకలకు ఆటంకంగా వర్షం



కరీంనగర్‌కల్చరల్/కొత్తపల్లి/కరీంనగర్‌రూరల్: కరీంనగర్‌తో పాటు కరీంనగర్‌రూరల్, కొత్తపల్లి మండలాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏడాదికోసారి జరుపుకునే బతుకమ్మ పండుగకు గ్రామగ్రామాన రంగురంగుల విద్యుత్ కాంతులు, సౌండ్‌సిస్టంలు ఏర్పాటు చేశారు. రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్కచోట పెట్టి మహిళలంతా పాటలు పాడుతూ ఆటలాడారు. చిన్న, పెద్దా తేడా లేకుండా కొత్త బట్టలు ధరించి వేడుకల్లో పాలుపంచుకున్నారు. అయితే బతుకమ్మ వేడుకలకు వర్షం అడ్డంకిగా మారడంతో మహిళలు ఇబ్బందులకు గురయ్యారు. అనంతరం వర్షం తగ్గాక మళ్లీ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో ఆనందంగా గడిపిన మహిళలు అనంతరం మళ్లీ రావమ్మా..బతుకమ్మ అంటూ చెరువులు, కుంటలు, కెనాల్‌లో నిమజ్జనం చేశారు. నిమజ్జన అనంతరం పిండి వంటలతో వాయినాలు ఇచ్చుకున్నారు.


గోపాల్‌పూర్‌లో..


కరీంనగర్ వావిలాలపల్లిలో..


కొత్తపల్లి చెరువు వద్ద నిమజ్జనం చేసే ముందు బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చెర్లభూత్కూర్‌లో..


బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఎలబోతారం గ్రామం ఎస్సీ కాలనీలో..


బతుకమ్మ తీసుకొస్తున్న యువతితో తండ్రి


సంతోష్‌నగర్ చౌరస్తాలో..


సూర్యనగర్ రోడ్ నం.5లో..


విద్యారణ్యపురి రోడ్ నం.2లో..


నగునూరులో..


బతుకమ్మతో మహిళలు

క్లుప్తంగా

హైమాస్ట్ లైట్లు ప్రారంభం


హైమాస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న స్వామి

కొత్తపల్లి: కొత్తపల్లి మండలం కమాన్‌పూర్‌లో ఎస్‌డీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన రెండు హైమాస్ట్ లైట్లను గురువారం కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరిపురం నాగరాజు, రుద్ర మనోహర్, బూస ప్రశాంత్, వెంకటేశ్, బూస సంపత్, సందీప్, పంజాల కృపసాగర్, తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటాకు నివాళి



కరీంనగర్‌టౌన్: నగరంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో గురువారం సేవా మూర్తి రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రతన్ టాటా దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రెడ్‌క్రాస్ బాధ్యులు పెండ్యాల కేశవరెడ్డి, ఊటుకూరు రాధాకష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధిపత్యం ఆమెదే..

- అన్ని గ్రామాల్లో మహిళా ఓటర్లు ఎక్కువ
- స్వశక్తి సంఘాల ఓట్ల కోసం నాయకుల ప్రయత్నాలు
- బతుకమ్మ పండుగలో డీజే బాక్సుల ఏర్పాటు
- దసరా పండుగకు మద్యం, మాంసం పంపిణీ

కరీంనగర్‌రూరల్: గ్రామాల్లో మహిళలదే ఆధిపత్యం ఎక్కువగా ఉంది. ఇటీవల ప్రకటించిన గ్రామ పంచాయతీల తుది ఓటరు జాబితాలో అన్ని గ్రామాల్లో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. కరీంనగర్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో పురుషుల కంటే మహిళలు అధికంగా ఉండటంతో.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపోటములను ప్రభావితం చేసే అవకాశముంది. మండలంలో మొత్తం ఓటర్లు 40,167, పురుషులు 19,681, మహిళలు 20,485, ట్రాన్స్‌జెండర్లు 1 ఉన్నారు. పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఉన్నారు. దుబ్బపల్లి, మందులపల్లె, ఇరుకుల్ల, జూబ్లీనగర్ గ్రామాల్లో మహిళల కంటే పురుషులు ఎక్కువగా ఉండగా.. ఫకీర్‌పేటలో మాత్రం సమానంగా ఓటర్లున్నారు. మిగతా 12 గ్రామాల్లో మాత్రం మహిళలదే పైచేయిగా ఉంది.

వేడెక్కిన రాజకీయం

ఆయా గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుడిగా పోటీ చేయాలనుకునే నాయకులు చేస్తున్న ప్రయత్నాలతో కొన్ని రోజుల నుంచి గ్రామాల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. కొందరు నాయకులు ఇప్పటి నుంచే మహిళలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. స్వశక్తి సంఘాల మహిళల మద్దతు కోసం ప్రయత్నిస్తున్నారు. సంఘాలకు అవసరమైన వంట సామగ్రి, డీజే బాక్సులతోపాటు ఇతర వస్తువులను బహుమతిగా ఇచ్చేందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. బతుకమ్మ పండుగ కలిసి రావడంతో మహిళలు ప్రధాన చౌరస్తాలో బతుకమ్మ ఆడేందుకు అవసరమైన విద్యుత్ దీపాలు, డీజే సౌండ్ బాక్సులను ఏర్పాటు చేస్తున్నారు. దసరా పండుగ రోజున వివిధ కుల సంఘాల నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు వీలుగా మద్యం, మాంసం పంపిణీ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు స్థానిక నాయకులు పోటీ పడి చేస్తున్న ప్రయత్నాలతో పండుగ పూట రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

ఆదిపరాశక్తి దుర్గా అలంకరణలో అమ్మవారు



విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో గురువారం అమ్మవారు ఆది పరాశక్తి దుర్గాదేవిగా సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వరశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం

కరీంనగర్ టౌన్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్‌లో విజయదశమి ఉత్సవం, పథ సంచలన్ (రూట్‌మార్చ్) నిర్వహిస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎస్ నగర సంఘచాలక్ హన్మాండ్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభమై 99 ఏళ్లు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కరీంనగర్‌లో సభ సంచలన్, విజయదశమి ఉత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా సంక్షేమ ట్రస్టీ బల్మూరి కరుణాకర్‌రావు, విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

'పురుమల్ల' జన్మదిన వేడుకలు

కరీంనగర్‌రూరల్/కరీంనగర్‌టౌన్: కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, బొమ్మకల్ మాజీ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పురుమల్ల లలిత దంపతుల జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి ఆధ్వర్యంలో గోపాల్‌పూర్‌లో బర్త్ డే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి గట్టు ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శ్రీనివాస్–లలిత దంపతులను సన్మానించారు. బొమ్మకల్‌లో స్పందన యువసేనా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శ్రీనివాస్–లలిత దంపతులు ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో మాతా శిశు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులతో పాటు బంధువులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.తిరుపతి, నాయకులు ఎం.శంకర్‌గౌడ్, జోసెఫ్‌రెడ్డి, కపిల్, వాజిద్, ఫహాద్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సామాజిక సేవకుడు గాలిపెల్లి కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.


రక్తదాన శిబిరం పరిశీలిస్తున్న మాజీ జెడ్పీటీసీ దంపతులు

హరిశంకర్ వ్యాఖ్యలే నిదర్శనం

కరీంనగర్ టౌన్: వారధి సొసైటీ నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని తాను గతంలో ఫిర్యాదు చేసినా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోక పెడచెవిన పెట్టిందని, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మున్సిపల్ కార్పొరేషన్‌లో అక్రమ నియామకాల గుట్టు రట్టయిందని, ఇందుకు బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ చేసిన తాజా వ్యాఖ్యలే నిదర్శనమి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. వాటాల పంపిణీలో తేడాలు వచ్చాయి కాబట్టే అధికారం కోల్పోయాక బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడికి అవినీతి గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలన అవినీతిమయంగా మారిందని హరిశంకర్ ఒప్పుకున్నట్లేనని అన్నారు. నగరపాలక సంస్థలో నెలకొన్న అవినీతి అక్రమాలపై కమిటీ వేసి నిజానిజాలను బయటికి తీసి వారధి సొసైటీకి చైర్మన్‌గా ఉన్న కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిత్యావసర సరుకులు అందజేత

కరీంనగర్: నగరంలోని కేర్ నియో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ పిల్లలకు ఎస్‌హెచ్‌ఆర్‌సీ గంగాధర మండల అధ్యక్షుడు చిలుముల సంజయ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు.